తేది: 14.03.2017

రక్తపోటు నివారణకు సముద్ర జీవుల నుండి ఆధునిక పద్ధతుల్లో కొత్త మందులను అభివృద్ధి చేయడానికి ద్రావిడ విశ్వవిద్యాలయం జీవ సాంకేతిక శాస్త్ర విభాగాధిపతి డా.వల్లూరి లోకనాథంకు మరియు కేంద్ర సముద్ర చేపల పరిశోధన సంస్థ,కొచ్చిన్‌కు చెందిన శాస్త్రవేత్త డా.కాజల్ చక్రబోర్తి గారికి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న జీవసాంకేతిక శాస్త్ర విభాగం వారు ద్రావిడ విశ్వవిద్యాలయం రూ.18లక్షలు, సిఎమ్ఎఫ్ఆర్ఐ వారికి రూ.37 లక్షలు గ్రాంటును మంజూరు చేశారు. వీరిద్దరు సముద్ర జీవుల నుండి ఆధునిక మందులను కనుగొనుటకు మూడు సంవత్సరాల పాటు పరిశోధనలు చేస్తారు. ఈ పరిశోధనా గ్రాంటు వలన ద్రావిడ విశ్వవిద్యాలయం ఒక జెఆర్ఎఫ్‌ను ఫెలోషిప్‌తో కూడిన పిహెచ్.డి చేయుటకు అవకాశం కల్పిస్తుంది.

ఇది వరకు డా.వల్లూరి లోకనాథంకు (యు.జి.సి) యూనివర్సిటీ గ్రాంటు కమీషన్ వారి నుండి, (డిఎస్‌టి) డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారి నుండి, (డిఎస్ఐఆర్) డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ వారి నుండి పరిశోధనలకు గాను గ్రాంటులను పొందియున్నారు. ఈయన 50 పరిశోధనా పత్రాలను ఒక పరిశోధనకు పేటెంట్‌ను కలిగియున్నారు. డా.లోకనాథం ఆధ్వర్యంలోని యు.జి.సి, డిఎస్‌టి ప్రాజెక్టుల పరిశోధనలు చేసిన ద్రావిడ విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థులు డా.సుబ్రమణ్యం, డా.సుబ్బయ్యలు ఇప్పుడు అమెరికాలో పోస్ట్ డాక్టరల్ ఫెలోస్‌గా పరిశోధనను కొనసాగిస్తున్నారు.

భారత ప్రభుత్వ, జీవ సాంకేతిక శాస్త్ర విభాగం నుండి మొట్టమొదట సారిగా ద్రావిడ విశ్వవిద్యాలయంలో డా.లోకనాథంకు గ్రాంటు మంజూరైన సందర్భంగా ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ, రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, డీన్ ఆచార్య సి.వరదరాజులునాయుడు, జీవ సాంకేతిక శాస్త్ర విభాగ ఆచార్యులు, ద్రావిడ విశ్వవిద్యాలయ ఆచార్యులు అభినందనలు తెలియజేశారు.

